పత్రికా ప్రకటన

సంస్థ లో ప్రతి ఒక్కరి పాత్రా ప్రాముఖ్యమే

డ్రైవరు గా పని చేసి రెటైరైన పైడినాయుడు కు ఘనవీడ్కోలు

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, జనవరి 31: సంస్థలో పనిచేసే క్రింది స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగి వరకు అందరూ కలసి పనిచేస్తేనే సంస్థ విజయవంతం అవుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. విఎంఆర్డిఏలో డ్రైవరు గా 35 సం .ల పాటు పని చేసి రెటైరైన ఎస్.పైడినాయుడు కు కమిషనర్ కోటేశ్వర రావు ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శరీరం లోని ప్రతి భాగానికి ప్రాధాన్యత ఉన్నట్లే సంస్థ లో పని చేసే ప్రతి ఉద్యోగికి సమాన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అనేక మంది ఉన్నతాధికారుల వద్ద పనిచేసి వారి మెప్పును పొందడం గొప్పవిషయమని కొనియాడారు. సెక్రెటరీ ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ సమయపాలనతో, క్రమశిక్షణ తో పనిచ్చేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు తోటి సిబ్బంది పైడి నాయుడు సేవలను కొనియాడారు. అనంతరం రిటైర్మెంట్ బెనెఫిట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈ ఈ సోమశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ